
# పర్ణిత

-చంద్రు



ఉదయపు లేత ఎండలో తన ఇండోర్ ప్లాంట్స్‌ని, బొన్సాయ్‌లని పెట్టి నీరు పోస్తోంది భావన. ఒక్కో ఆకును శుభ్రం చేసి, చివురు మొగ్గలపై నీరు చిలకరించింది.

చిగురుల మీద చేరి వున్న నీటి బొట్లు, ఆకుల మీద మెరుస్తున్న నీటి బొట్లు నారింజ కిరణాలు ప్రతిఫలించి, బంగారంలో పొదిగినకెంపుల్లా, పచ్చల్లా మిరుమిట్లు గొలుపు తున్నాయి.

అకులు మీద నుంచి జారిన ఒక్కో మెరుపు చుక్క కడిగిన గచ్చు మీద మిగిలిన నీటిలో కలిసి పోతోంది.

ఎందుకనో ఎవరో తనను చూస్తున్నట్లు అని పించి మొక్కల మీద నుంచి దృష్టి మళ్ళించి, అటూ ఇటూ చూసింది భావన.

ఎదుటి ఫ్లాట్ వరండాలో కుర్చీలో కూర్చుని, మోకాళ్ళ మీద రెండు మోచేతులు ఆన్చి, తన అరచేతుల మధ్య ముఖాన్ని వుంచి, భావన వైపే చూస్తోంది ఓ చిన్నారి పాప.

భావన తలెత్తి తన వైపు చూడగానే మొహాన్ని అరచేతులతో మూసేసుకుంది. కొద్ది కొద్దిగా వేళ్ళను దూరం చేసి, ఆ సందుల్లోంచి భావనను గమనిస్తోంది.

భావన వచ్చే నవ్వు ఆపుకొంటూ, దగ్గరకి రమ్మని సైగ చేసింది.

ఆ పాప గభాల్న పైకి లేచి, తల అడ్డంగా ఊపి, తన చిన్ని గులాబి పెదవుల మధ్య నుండి ఓ వెలుగు రేఖను జారుస్తూ ఇంట్లోకి పరుగెత్తు కెళ్ళింది.

పాప బిడియానికి భావన నవ్వుకొంటూ లోపలికి వెళ్ళింది.

• • •

భావన రెండోసారి పిలిచి పేరడిగినప్పుడు, తల వంచుకొని కనుచివరల నుండి భావనను గమ నిస్తూ, "పర్ణిత" అంది ఆ పాప.

"చక్కటి పేరే! నేను నిన్ను 'నీతూ' అని పిలవనా?" పర్ణిత వైపు చూస్తూ అడిగింది భావన.

పర్ణిత తలెత్తకుండానే, సంతోషంగా అంగీ కరిస్తున్నట్లు తలాడించింది.

"నువ్వు ఇప్పుడు ఏం చదువుతున్నావు, నీతూ?"ని భావన అడగగానే,

"ఫోర్త్ క్లాస్, బి సెక్షన్, ఆక్స్‌ఫర్డ్ సెంట్రల్ స్కూల్" అని నీతు ఏకబిగిన పాఠం వప్ప జెప్పినట్లు చెప్పింది.

"అలాగా! మీ ఇంట్లో ఇంకో చిన్న పాప వుందే, మీ చెల్లాలా?" భావన అడిగింది.

"ఆ..." అంది నీతు వెగటుగా మొహం పెట్టి.

"ఈ ఫ్లాట్స్‌లో నీకు బాగా ఫ్రెండ్స్ వున్నారా? నాకూ పరిచయం చేస్తావా?" అంది భావన.

"ఓ... ఎప్పుడు తీసుకురమ్మంటారు ఆంటీ?" నీతూ ఉత్సాహంగా అడిగింది.

"రేపు సాయంత్రం, అంకుల్ హాస్పిటల్‌కి వెళ్ళాక" అంది భావన.

"ఏం ఆంటీ? అంకుల్‌కి హెల్త్ బాలేదా?" కంగారుగా అడిగింది నీతు.

భావన ఒక్కసారిగా పెద్దగా నవ్వేసింది.

"అంకుల్ డాక్టర్ నీతూ" అంది భావన నవ్వు ఆపుకొంటూ.

నీతూ సిగ్గుపడుతూ వెనక్కి చూడకుండా పరుగెత్తుకెళ్ళింది.

నీతూ మళ్ళీ వచ్చేపుడు తన వయసు వాళ్ళను కొందరిని వెంట తీసుకొని వచ్చింది.

అందరూ అమ్మాయిలే.

"మీ చెల్లిని కూడా తీసుకు రాకపోయావా, నీతూ?" భావన నీతూని చూసి అడిగింది.

"తను నాతో రాదు" అంది నీతూ అయిష్టంగా.

కాసేపాగి, భావనకు తన స్నేహితుల్ని పరి చయం చేసింది. వారం దరూ రోజూ సాయంత్రం హోంవర్క్ అయిపోయాక భావన దగ్గరకి రావాలని నిర్ణయించుకొన్నారు, నీతూ నాయకత్వంలో!

• • •

"ఆంటీ, మా మమ్మీ మా డాడీ," అంటూ పరిచయం చేసింది నీతు, ఇంట్లోకి నీతూతో వస్తూన్న వారిని చూసి గుమ్మంలోనే నిలబడి పోయిన భావనకు.

"నమస్తే. రండి, కూర్చోండి" ముందుకెళ్ళి ఆహ్వానించింది భావన.

"నమస్తే. డాక్టరుగారు... ఇంట్లోనే..." సందేహంగా ఆగాడు నీతు వాళ్ళ డాడి.

"ఆ.. వున్నారు. పిలుస్తాను. మీరు కూర్చోండి," అంటూ లోపలికి వెళ్ళింది భావన.

సుధీర్‌తోపాటు భావన వచ్చే లోపల నీతు వాళ్ళ అమ్మా నాన్నలకు బొన్సాయ్‌లను చూపిస్తోంది.

సుధీర్‌కి కూడా వారిని నీతూనే పరిచయం చేసింది.

"మా పాప విషయం మీతో మాట్లాడదామని వచ్చాము డాక్టరుగారూ. పొద్దున్నే మిమ్మల్ని డిస్ట్రబ్ చేయడం లేదు కదా?" సందేహిస్తూనే అడిగాడు నీతూ వాళ్ళ నాన్న.

"అబ్బే. అలాంటిదేమీ లేదు. నేను ఎప్పుడూ నా గొడవలో పడి వుండడంతో నైబర్స్ ఎవరినీ కలిసే వీలు దొరకలేదు. నీతూనే భావనకి తన ఫ్రెండ్స్‌ని పరిచయం చేసింది. నిజానికి, భావన వాళ్ళ గురించి చెప్పే కబుర్లతో వాళ్ళందరూ నాక్కూడా పరిచయం అయ్యారు. అన్నట్లు, కంప్లయింట్ ఏమిటి?" అంటూ నీతు వైపు చూసాడు సుధీర్.

ఇంతలో కాఫీతో భావన వచ్చింది.

"నీతూ గురించి కాదండి. చిన్నపాప ప్రీతి గురించి మీతో డిస్కస్ చేద్దామని..."

నీతూ వాళ్ళమ్మ అంది.

"ప్రీతి ఎప్పుడూ మనింటికి వచ్చినట్లు లేదు కదూ?" అన్నాడు సుధీర్ భావనవైపు చూస్తూ.

"అబ్బే, దానికి వంట్లో ఎప్పుడూ బావుండ

దండీ. ఇదిగోనండి. అమె హెల్త్ కేస్ ఫైల్'' అంటూ ఓ ఫైల్‌ను సుధీర్‌కి అందించాడు నీతూ వాళ్ళ నాన్న.

నీతు వాళ్ళమ్మ భావన పిచ్చాపాటిలో పడ్డారు ఎంబ్రాయిడరీ నుండి ఎలక్షన్ల దాక.

ఆ కొద్ది సమయం లోనే వారిద్దరి మధ్య దొర్లిన అనేక విషయాలను నీతు బుగ్గన చేయి అన్చి, కన్నార్పకుండా చూస్తూ శ్రద్ధగా వింటోంది.

నీతు వాళ్ళ నాన్న ముఖంలో డాక్టరుగారు ఏం చెప్పబోతున్నారో అన్న ఆదుర్దా కనిపిస్తూ వుంది.

సుధీర్ మధ్య మధ్యన ప్రీతిని గూర్చిన వివరాలడుగుతూ ఫైల్ చూసాడు.

"ప్రీతి ఆస్తమా పేషెంట్ అన్నమాట,'' తేలిగ్గా అన్నాడు సుధీర్ ఫైల్ నీతు వాళ్ళ నాన్నకు అందిస్తూ.

"అవునండి. ప్రీతిని మొదట్నించి శ్రీనివాస రావుగారు ట్రీట్ చేసేవారు. వారిప్పుడు ఇల్లు మార్చడంతో చాలా దూరమైపోయారు. ఇంతకు ముందు ప్రీతికి రెండుసార్లు సివియర్ అటాక్ వస్తే వారి దగ్గరే అడ్మిట్ చేసాము. నేను తరచు టూర్లకి వెళ్ళాల్సి వస్తుంది. మళ్లీ మునుపటిలా జరిగితే, నా భార్య ఒకతే ఎలా మానేజ్ చేయగలదా అని నా దిగులు. ఎదురుగా మీ బోర్డు చూసాక ప్రాణం లేచి వచ్చినట్లయింది.'' అంటూ సుధీర్‌ని చూస్తూ చెప్పాడు నీతూ వాళ్ళ నాన్న.

సుధీర్‌తోపాటు మిగిలిన శ్రోతలు శ్రద్ధగా వింటున్నారు.

"అవును డాక్టరుగారూ. మీ గురించి శ్రీనివాస రావుగారు కూడా చెప్పారు. ఆయనే స్వయంగా మీతో ప్రీతి గురించి మాట్లాడతామన్నారు. అయినా, అంతా దాని కర్మ దాని ముఖాన ఈ రోగం రాసి పెట్టుంది. మిగతా పిల్లల్లా హాయిగా ఆడుకోవాల్సిన వయసులో నీళ్ళల్లో తడవ కూడదు. మంచులో ఆడకూడదు. ఐస్‌క్రీం తిన కూడదు. ఎప్పుడు ఏం చేసి దాని ప్రాణం మీదికి తెచ్చుకొంటుందోనని నా భయం. ఏ జన్మలో చేసుకొందో ఈ జన్మలో....'' నీతూ వాళ్ళమ్మ గొంతు బొంగురుపోయింది.

పేషంట్ తల్లి దండ్రుల ఆదుర్దా, కంగారు, భయం సుధీర్‌కు కొత్తేమీ కాదు. కానీ, నీతు వాళ్ళమ్మ కంఠంలో తొణికిన వేదనకు భావన మనసు కొద్దిగా వణికింది.

"భయపడాల్సిందేమీ లేదమ్మా మీరు కంగారు పడకండి'' సుధీర్ ధైర్యం చెప్పాడు.

కాసేపాగి, "మీ ఇంట్లో పెద్దవారికి ఎవరికైనా ఈ వ్యాధి వుందా?'' అని అడిగాడు,

"మా అన్నయ్యకు వుండేది డాక్టరుగారూ'' అన్నాడు నీతూ వాళ్ళ నాన్న.

అలాగా అన్నట్లు తలాడించేడు సుధీర్.

"ప్రీతిది మందులు కంట్రోలులో వుంచగలిగే జబ్బు. పుట్టుకతోనే మానసిక వికలురైన పిల్లల్ని జీవితాంతం భరించాల్సిన, భరించే తల్లిదండ్రుల్ని మీరెప్పుడైనా చూసారా? అందరు పిల్లల్లాగా ఆనందంతో చిందులు వేయాల్సిన చిన్నారులు పిచ్చివారిగా ముద్రవేయబడి, సమాజంలో అనుక్షణం హేళనకు గురి అవుతున్నా, మనోధైర్యంతో వారిని తీర్చిదిద్దాలని ప్రయత్నించే తల్లిదండ్రుల తపన, సహనం మీ దృష్టికి ఎప్పుడూ రాలేదా? ప్రీతి ఆరోగ్యం పట్ల మీరిప్పుడు తీసుకొంటున్న శ్రద్ధ మెచ్చుకోతగ్గది. ప్రీతి అందరు పిల్లల్లాగానే ఆడుకో వచ్చు. బహుశా మీ భయం, పాపను గడపదాట నివ్వనట్లు లేదు. ఈ బలవంతపు ఒంటరితనం ప్రీతిని మానసిక సమస్యలతో దారి మళ్ళించవచ్చు కదా? ప్రీతికి ఏదైనా హెల్త్ ప్రాబ్లెం వస్తే తప్పకుండా తీసుకురండి'' చెరగని చిరునవ్వుతో తన ప్రొఫెషనల్ టోన్‌లో అన్నాడు సుధీర్.

సుధీర్ మాటలతో వాళ్ళు కాస్త శాంత పడ్డట్లు కన్పించారు.

"నీతూ, ప్రీతిని నీతో రేపు తీసుకువస్తావు కదూ?'' భావన నీతూని నవ్వుతూ ప్రశ్నించింది.

నీతు ఏమీ మాట్లాడకుండా తన అమ్మా నాన్నల వైపు చూసింది.

కాసేపు అందరూ మౌనంగావుండిపోయారు.

"ఏం అంకుల్, ప్రీతి నిజంగా ఐస్‌క్రీం తిన కూడదా? అది తినకూడదని నాకూ కొనివ్వరు'' అకస్మాత్తుగా నీతూ అడిగింది.

"అవును. తింటే తప్పకుండా ఏదో అవుతుందని కాదు. ఏదైనా అయ్యే ఛాన్సెస్ మాత్రం వున్నాయి. రిస్క్ అవాయిడ్ చేస్తే మంచిదని చల్లని, పుల్లని ఆహార పదార్థాలను తగ్గించమని చెపుతూంటారు. ముఖ్యంగా అలెర్జిక్ ఆస్తమా కావచ్చేమోనని సందేహం కూడా ఇందుకు కారణం. అందులోను ప్రీతి కేస్ హిస్టరీలో ఓ సారి ఐస్‌క్రీం తింటే సివియర్ అటాక్ వచ్చినట్లు వుంది కదా?'' అంటూ నీతూ పేరెంట్స్ వైపు చూసాడు సుధీర్.

నీతుకి సుధీర్ చెప్పింది పూర్తిగా అర్థమవక పోయినా, ఐస్‌క్రీం వద్దన్నారన్నది స్పష్టంగా అర్థమయింది. నిరాశగా వెనక్కు జరిగింది.

"అవును డాక్టరుగారూ. అప్పుడసలు ఊపిరి తిప్పుకోలేక ఉక్కిరి బిక్కిరి అయ్యింది. మేం చాలా భయపడ్డాం. అప్పుడే శ్రీనివాసరావుగారు ఆక్సిజన్ అదీ పెట్టారు'' నీతూ వాళ్ళమ్మ చెప్పింది.

ఏదో విషయం అర్థమైనట్లుగా తలాడించి, సావధానంగా నీతు,

"అంటే అంకుల్, ఐస్‌క్రీం పెడితే అది చచ్చి పోతుందా?'' అని అడిగింది.

"నోర్ముయ్, దరిద్రపు పీనుగా, పద ఇంటికి. నీ పని చెపుతా. ఛండాలపు మాటలూ, నువ్వునూ. బ్లడీ ఇడియట్'' నీతూ వాళ్ళ నాన్న విరుచుకు పడ్డాడు.

నీతూ మొహం చిన్న బుచ్చుకొని వెక్కుతూ ఇంటికి పరిగెత్తు కెళ్ళింది.

• • •

భావన ఐదారుసార్లు పిలిచాక కానీ ప్రీతి దగ్గరకి రాలేదు.

అప్పటికింకా చలి వుండడంతో మొహం, అర చేతులు తప్ప వళ్ళంతా నిండిపోయేలా వులెన్‌డ్రస్ తొడుక్కొని వుంది.

పెద్ద పెద్ద కళ్ళు నీరసంగా వుండి, కనురెప్పలు బరువుగా కిందికి వాలి వున్నాయి. అప్పుడప్పుడు బలవంతంగా రెప్పలు పైకి ఎత్తి చూస్తోంది.

గొంతు ఎక్కడి నుంచో వస్తున్నట్లు పీలగా

నా ఈ "పర్ణిత'' వసి మనసులోని అసూయాద్వేషాలకు ప్రతీక, చిన్న పిల్లల మాటలలో, ఆలోచనలలో హత్య, చావు అనేవి కాస్త తీవ్రంగా అనిపించవచ్చును. కానీ, నిరాదరణకు గురైన పిల్లలలో హింసాయుత ధోరణులు, విధ్వంసక చర్యలు కొత్తేమీ కాదు. అందులోను, ఇప్పుడు పిల్లలపై తీవ్రప్రభావాన్ని చూపుతున్న మీడియా అంతా హింసను ప్రేరేపించేదే!

ఓ నెలల పసివాడ్ని 'అడ్డు తొలగించుకోవడానికి' వాడి నాలుగు సం॥ల అక్క, వళ్ళంతా బ్లేడుతో చీరేసిన సంఘటన నేనెరుగుదును. ఈ పని చేయడం వెనుక ఆ అమ్మాయి చిన్ని మనసు ఎంతటి అసూయతో రగిలి వుంటుందో గమనించవచ్చును. ఈ సంఘటనలో బాబు, పాప ఇద్దరూ బాధితులే!

వళ్ళంతా చీరేయడంతో ఆసుపత్రిలో బాబు కొట్టుమిట్టాడుతు వుంటే, బాబు మళ్లీ మామూలుగా మారే వరకు ఆ పాప అనుభవించిన మానసిక క్షోభ వర్ణించలేనిది. క్షణికావేశంలో చేసిన పనిని అనుక్షణం అందరూ ఎత్తి చూపుతుంటే, ఆ చిన్ని మనసు ఎలా తట్టుకుంటుందో ఊహించ శక్యం కాదు.

తప్పు ఎవరిది అన్న ప్రశ్న వేసుకొంటే, తల్లిదండ్రులదే అని ఖచ్చితంగా చెప్పవచ్చును. ఇద్దరు పిల్లలను రెండు కళ్ళలా చూసుకోవడానికి పెద్ద వారి అప్యాయత, అభిమానాలతోపాటు వివేచన, సహనం కూడా కావాలి.

మొదటిసారి పిల్లల పొరపాటును అలవాటు కానివ్వకుండా చూడవలసిన బాధ్యత కూడా ముమ్మాటికి తల్లిదండ్రులదే!

నాకు తెలిసిన నలుగురైదుగురు పాపల మనస్తత్వాల నుండి 'పర్ణిత'ను సృష్టించాను. "డాక్టర్ భాష''గా ఇంగ్లీష్ ఎక్కువగా వాడవలసి వచ్చింది.

–చంద్ర

వుంది.

"స్కూలు కెళుతున్నావా, ప్రీతి?" భావన తన పక్కన కూర్చోపెట్టుకుంటూ అడిగింది.

"ఆ... వస్తుంది. ఎల్.కె.జి." ఈసారి సమాధానం నీతు చెప్పింది.

నీతు కుర్చీలోంచి ప్రీతిని క్రిందికి దింపి, "ఏయ్ ప్రీతి, చలిగా వుంటే నువ్వెందుకు ఇక్కడికి వచ్చావు? ఇంటికి పో. ఇప్పుడేమో ఇష్టం వచ్చినట్లు తిరుగుతావు. మళ్ళీ రాత్రికి నన్ను తిట్టిస్తావు పో. ఇంటికి పోవే దయ్యమా" అంటూ నీతు వెక్కుతోన్న ప్రీతిని నెట్టుకొంటూ ఇంటికి తీసికెళ్ళింది.

భావన నీతుని కొత్తగా చూస్తున్నట్లు ఆశ్చర్యంతో చూస్తూ నిలబడిపోయింది.

నీతు ప్రీతిని వదిలి మళ్ళీ వచ్చింది. ఏమీ జరగనట్లే మిగతా పిల్లలతో కలిసి ఆడింది. భావన కూడా అందరూ వెళ్ళే వరకు ఏమీ మాట్లాడలేదు. తను వెళ్ళే ముందు చెప్పడానికి వచ్చిన నీతుని, పక్కన కూర్చోబెట్టుకొంది భావన.

"నీతూ, తప్పుకదమ్మా చెల్లిని అలా తిట్టొచ్చా? నీవే కదా తన ఫ్రెండ్‌వి. అందులోను తనకు ఎప్పుడూ వంట్లో బావుండదయ్యే. నీవు ఫ్రెండ్లీగా చూసుకోకపోతే ఎలా చెప్పు?" నెమ్మదిగా అడిగింది భావన.

"అనండి. అందరూ నన్నే అనండి. ఆ దున్నపోతు అంటే అందరికీ ఇష్టమే! నేనంటే ఎవరికీ ఇష్టం లేదు. మమ్మీ డాడీ, టీచర్స్ అంటే సరే. ఆఖరికి.. ఆఖరికి మీరు కూడా..." నీతు గొంతు కూడదీసుకొని మళ్ళీ అంది.

"అందరికీ నేనంటే కోపం. నాకు అదంటేనే అసహ్యం. మమ్మీ డాడీ ట్వంటీ ఫోర్ అవర్స్ దాన్ని వళ్ళో పెట్టుక్కూర్చుంటారు. స్కూల్లో కూడా ఇంటర్వెల్‌లో, లంచ్ టైమ్‌లో దాని దగ్గర నేను వెళ్ళి కూర్చోవాలి. ఫ్రెండ్స్ దగ్గరకి ఎపుడైనా వెళ్తే, దాన్నొదిలేసి తిరుగుతున్నానని మమ్మీకి కంప్లయింట్ చేస్తుంది. 'నువ్వు పెద్దదానివి కదా? దాన్ని ఎందుకు కేర్‌పుల్‌గా చూసుకోవు' అని మమ్మీ తిడుతుంది. అది లేనపుడు మమ్మీ నన్ను ఎప్పుడూ ఏమీ అనేది కాదు. రోజూ లంచ్‌లో వచ్చి నాకు తినిపించేది. ఇప్పుడు ఈ దయ్యం బ్యాగు, క్యారియర్ అన్నీ నేనే మోసుకెళ్ళాలి. నేనేదానికి తిన్పించాలి. డాడి ఎంత చక్కగా రోజూ నన్ను ఐస్‌క్రీం పార్లర్‌కి తీసుకెళ్ళేవారు. ఇది తినకూడదని, నేనెప్పుడైనా అడిగితే కూడా 'ఒకసారి చెబితే అర్థం చేసుకోలేవు' పెద్ద దానివయినా బుద్ధి మాత్రం పెరగలేదు అని విసుక్కుంటాడు"

నీతు తన ధోరణిలో తాను చెప్పుకుపోతోంది. భావన మధ్యలో కదిలించకుండా, నిశ్శబ్దంగా వింటూ వుండిపోయింది.

"అది అడిగితే ఏదయినా ఇచ్చేయాలి. నా పెన్సిల్స్, క్రేయాన్స్, స్కెచ్‌పెన్స్, కామిక్స్, నా డియర్... డియర్... టెడ్డీబేర్... అన్నీ లాక్కుంది. దయ్యం! స్కెచ్‌పెన్స్, క్రేయాన్స్ అన్నీ పాడుచేసి, నా కంపాస్‌లో పెడుతుంది. మళ్ళీ కొనియమంటే పెద్ద దానివి జాగ్రత్తగా వాడుకోకూడదూ, ఎన్నిసార్లు కొన్నియ్యమంటావు అంటాడు డాడి. ఆ దున్నపోతు పాడు చేసిందంటే చిన్న పిల్ల దానికేం తెలుసు, నువ్వు భద్రం చేసుకోవాలి కానీ, అని మళ్ళీ నన్నే అరుస్తాడు.

"ఈ భూతం లేనప్పుడు డాడి నన్ను ఎప్పుడూ తిట్టిందే లేదు. డాడీ నన్ను తన పక్కనే పడుకోనిచ్చేవాడు. ఇప్పుడు నేను పెద్దదాన్నయ్యానట! హాల్లో మామ్మ దగ్గర పడుకోవాలి. ఈ భూతం మాత్రం డాడీ దగ్గరే పడుకోవచ్చట!"

ఆగి ముక్కు ఎగబీల్చింది నీతు.

"ఆ బోడి మామ్మ ఎప్పుడు నేను నల్లగా వున్నానని వెక్కిరిస్తుంది. ఆ దయ్యం మాత్రం ముద్దుగా వుందని నెత్తిన ఎక్కించుకొని తిప్పుతుంది!

"అది వచ్చాకే... అది వచ్చాకే... అందరూ నన్ను తిడుతున్నారు.

"అందుకే, నాకు ఆ రాక్షసి అంటే ఇష్టం లేదు.

"ఐ హేట్ హర్... ఐ హేట్ హర్" అని గట్టిగా అరిచి, గిరుక్కున వెనక్కి తిరిగి బయటి చీకట్లోకి పరిగెత్తుకెళ్ళింది నీతు.

భావన నివ్వెరపోయి నిలుచుండి పోయింది.

• • •

పిల్లలు స్కూలు కెళ్ళాక నీతు వాళ్ళమ్మ భావన దగ్గరికి వచ్చింది ఏదైనా మ్యాగజైన్ వుండేమోనని.

పుస్తకం ఇచ్చి, కొద్దిపాటి పిచ్చాపాటి తరువాత భావన అంది, "నీతు ఎందుకనో ప్రీతి అంటే బాగా అయిష్టత పెంచుకొన్నట్లుంది. మీరు గమనించే వుంటారు,"

"అవునండి. చిన్నదానిది రోగాల గోల అయితే పెద్దదానిది తల తిక్క వ్యవహారం. ప్రీతి అంటేనే విరుచుకుపడుతుంది. ప్రీతి గాలి తాకితేనే నీతుకి పూనకం వస్తుంది. వీళ్ళిద్దర్నీ ఏం చేయాలో ఏమో నాకర్థం అవట్లేదు." అని నిట్టూర్చింది నీతు వాళ్ళమ్మ

"మీరు నీతుతో తన ప్రవర్తన గూర్చి ఎప్పుడైనా డిస్కస్ చేసారా?" భావన అడిగింది.

"దాంతో డిస్కస్ చేసేది ఏముంటుందండి? ఒకటి మాత్రం నిజం. అది చేస్తున్న పని తప్పు అని ఏ మాత్రం అనుకోదు. లేకపోతే, ఎవరో స్కూల్లో అన్నారట మీ చెల్లె జుట్టు నీ జుట్టు కన్నా బావుంది అని. ప్రీతి నిద్రపోయినప్పుడు కత్తెర తీసుకొని దాని రెండు పోనీలు కత్తిరించేసింది. మళ్ళీ జుట్టు పెరిగేదాక ప్రీతి ఒకటే గొడవ" నీతూ వాళ్ళమ్మ చెపుతూ ఆగింది.

"ఓ! మీరు మరప్పుడు నీతూ ఎందుకలా చేసిందో కనుక్కున్నారా?" భావన అడిగింది.

"దాన్నేంటి అడిగేది? వళ్ళుమండి నాలుగు బాదితేనే వాళ్ళ స్కూల్లో వాళ్ళ విషయం చెప్పింది. ఈ సంగతి సరేనండి. మొన్నొకసారి బ్లేడు తీసుకొని ప్రీతి తొడమీద ఇంత పొడవునా చీరేసింది!" చూపుడు వేలును చూపిస్తూ అందావిడ.



బట్టలకు తుప్పు మరకలు అంటితే నిమ్మరసం, ఉప్పుతో రుద్ది ఎండలో ఆరవేసి ఆ తరువాత గోరు వెచ్చటి సబ్బు నీళ్ళతో ఉతకాలి.

"అహ!" అంటూ ఆశ్చర్యంగా చూసింది భావన.

"మొండి ఘటం! మా మాట పట్టించుకోకుండా పెంకిదాన్లా తయారవుతోంది, రోజు రోజుకి. ఈ మధ్య క్లాసులో ర్యాంక్ కూడా పడిపోయింది. అంతకు ముందు మొదటి ముగ్గుర్లో వుండేది," అంటూ ఆగింది ఆవిడ.

కొద్దిసేపు ఎవరూ ఏమీ మాట్లాడలేదు.

"నీతుని నల్లగా వుందని అంటూ వుంటారా, ఎవరైనా?" అడిగింది భావన.

"ఆ! తమాషాకి అత్తయ్య ఎప్పుడైనా అంటుంది. నిజానికి ప్రీతి కన్నా దాందే మంచి రంగు. నల్ల కుచ్చుల గౌను వేస్తే ఎంత ముద్దొచ్చేదో, చిన్నపుడు. నీతుది సిల్కీహేర్. ఎప్పుడూ ఏదో హేర్‌స్టయిల్ ప్రయోగం చేస్తూ వుండేదాన్ని. ఇప్పుడు తీరిక లేక అంతగా పట్టించుకోవడం లేదు. తను కూడా స్కూలుకి వెళ్ళడం మొదలెట్టాక ఇలా నల్ల కప్పేసింది. పైపెచ్చు రోజూ ఏదో గొడవ పెట్టుకొని అన్నం సరిగ్గా తినదు," దిగులుగా చెప్పిందామె.

భావన గొంతు సవరించుకొని మెల్లగా చెప్పింది.

"మీరేమీ అనుకోకపోతే నాదొక చిన్న మాట. నీతు ప్రవర్తనకి కారణం నాకెందుకో మీరేనని పిస్తోంది. నాలుగయిదు సంవత్సరాల దాకా నీతు మీ మీదా, ఇంటి మీదా, వస్తువుల మీద తన మమకారాన్ని విడదీయలేని అధికారంగా పెంచుకొని వుంటుంది. ప్రీతి పుట్టినపుడు మీరు పసిదాని సంరక్షణలో పడి, సహజంగానే నీతుని కాస్త నిర్లక్ష్యం చేసి వుంటారు. బాగా ఊహ తెలిసిన నీతు ఇంట్లో తన స్థానం, తల్లిదండ్రుల మీద తన అధికారం బలవంతంగా తన నుండి లాక్కొంటున్న ప్రీతి మీద అసూయ పెంచుకోవడం సహజమే. కాకపోతే, మన నీతులో సహజంగా వుండే కొద్దిపాటి అసూయ ముదిరి ద్వేషంగా మారింది. మామూలుగా రెండోబిడ్డ మగపిల్లవాడయితే ఇలాంటి సమస్యలు మరీ ఎక్కువ!" అంటూ నీతు వాళ్ళమ్మ తన మాటల్ని ఎలా స్వీకరిస్తుందోనని ఆగింది భావన.

"నిజమే. కానీ, చిన్నపిల్ల అనారోగ్యంతో అల్లాడిపోతుంటే, నీతు ఆ మాత్రం గ్రహించ లేదంటారా?" అడిగింది నీతూ వాళ్ళమ్మ

"నిజానికి గొడవ అక్కడే మొదలయి వుంటుంది. ప్రీతికి జబ్బు చేసే వరకు కూడా మీరు తనకి ముద్ద కలిపి అన్నం పెట్టేవారు. స్నానం చేయించేవారు. నిజానికి, మీరప్పటికే తన

పనులు, చిన్న చిన్నవి, తను స్వయంగా చేసుకోవడం నేర్పి వుండాల్సింది. అప్పుడు మీ మీద పూర్తిగా ఆధారపడకుండా, కనీసం తన పనుల పట్ల స్వయం నిర్ణయాలు తీసుకొనే భావస్వేచ్ఛ కలిగి వుండేది. మీరు ఆమెకు ఆ అవకాశమే ఇవ్వలేదు. పైపెచ్చు, ప్రీతికి జబ్బు చేయగానే అకస్మాత్తుగా నీతు పెద్దది అయిపోయిందని, తన పనులు, తన ఆలోచనలు తనే చేసుకోవాలని కట్టడి చేసారు. మన చికాకుల్లో మనకు ఇవి పెద్ద విషయాలుగా కన్పించవు కానీ, ఆ పసి మనసు ఈ నిరాదరణకు ఎంతలా క్షోభిస్తుందో నీతుని కాస్త పరిశీలిస్తే తెలుస్తుంది,'' భావన ఆగి మళ్ళీ అంది.

"నీతు ప్రీతి మీద మొదటిసారి ద్వేషం ప్రకటించినపుడు మీరేం చేసారో గుర్తుందా?''

"వాళ్ళ నాన్న ఏదో పనిష్మెంట్ ఇచ్చినట్లున్నారు'' నెమ్మదిగా అంది నీతూ వాళ్ళమ్మ

"అంటే, మొదటిసారి తన బాధను వ్యక్తీకరించడానికి నీతు చేసిన ప్రయత్నంలో, మీ నుండి ఆమె ఆశించిన సానుభూతిని కానీ, పూర్వపు అభిమానాన్ని కానీ పొందలేకపోయినట్లే కదా! క్షణక్షణం తన అస్తిత్వం నిరూపించుకోవడానికి, ప్రీతిపై అసూయను ప్రకటించడానికి ఏదో ఓ విధ్వంసం చేయడం మొదలెట్టిందనిపిస్తోంది. అందుకనే అలా మొండిగా, తల బిరుసుగా ప్రవర్తించడం, ప్రీతి మీద చేయి చేసుకోవడం. ఇప్పటికైనా మించిపోయిందేమీ లేదు. మీరు ప్రీతికి ఏదో అయిపోతుందన్న కంగారు తగ్గించుకొని, పిల్లలిద్దరినీ సమానంగా చూస్తే సరి! నీతు, ప్రీతిల మధ్య అభిమానం తప్పక చిగురిస్తుంది. నీతు మరోసారి క్లాసులో ఫస్టు వస్తుంది. నీతు మీద నాకా నమ్మకం వుంది,'' మీరేమంటారు అన్నట్లు ఆవిడ వైపు చూసింది భావన.

"మీరన్నది నిజమే! ప్రీతి జబ్బు గొడవలో పడి నీతు గురించి పట్టించుకోవడం తగ్గింది. దాని ప్రభావం నీతు ప్రవర్తన మీద ఇంతగా వుంటుందని ఊహించలేకపోయాము. నీతు వాళ్ళ నాన్నతో కూడా ఈ విషయం మాట్లాడతాను. మ్యాగజైన్ నీతుతో పంపిస్తాను'' అంటూ ఆవిడ ఇంటికి వెళ్ళడానికి కుర్చీలోంచి లేచింది.

భావన గుమ్మం దాకా వెళ్ళి, తలుపేసుకొని వచ్చింది.

• • •

ఆగకుండా కాలింగ్‌బెల్ మోగే సరికి బద్ధకంగా లేచింది భావన కళ్ళు నులుముకుంటూ.

సుధీర్ అప్పటికే లేచి, తలుపు తీసి బయటికి వెళ్ళాడు.

ఎవరో పేషెంట్లల్లా వున్నారని, మళ్ళీ ముడుచుకొని పడుకొంది భావన.

ఫ్రంట్‌డోర్ తాళం వేసిన శబ్దం, కారు స్టార్టయి వెళ్ళిన చప్పుడు వినిపించాయి. ఏదో సీరియస్ కేసు లాగుందనుకొని, టైం చూసి మళ్ళీ ముసుగేసింది భావన.

తెల్లవారి వెలుగుతోపాటు ఇంటికి తిరిగి వచ్చాడు సుధీర్.

నిద్ర లేని కళ్ళు అప్పుడే విచ్చిన ఎర్రమందారాల్లా వున్నాయి.

సుధీర్ రిలాక్సయ్యేలోగా, కాఫీ పట్టుకొచ్చింది భావన.

"ఏమిటండీ, సీరియస్ కేసా? మూడుగంటల పైనే అయిందిగా మీరెళ్ళి'' అని అడిగింది.

"ఆ... ప్రీతికి రాత్రి సివియర్ అటాక్ వచ్చింది. హాస్పటల్‌లో అడ్మిట్ చేసాను'' అన్నాడు సుధీర్.

"ఏంటీ, మన ప్రీతినా! సీరియస్‌గా వుందా?'' కాస్త ఆగి సడెన్‌గా అడిగింది భావన.

"లైఫ్ రిస్క్ లేదు గదా?''

"కండిషన్ క్రిటికల్‌గానే వుంది. ఇంటెన్సివ్ కేర్‌లో అబ్జర్వేషన్‌లో వుంచాను. రికవర్ అయ్యే అవకాశాలు బాగానే కన్పిస్తున్నాయి. ఈ రోజు ఓ.పి.కి వెళ్ళేపుడు, మనిద్దరం కలిసే వెళ్దాంలే హాస్పటల్‌కి. ముందు నేను కాసేపు రెస్ట్ తీసుకొంటాను.'' అంటూ లోపలికి వెళ్ళాడు సుధీర్.

• • •

భావన వెళ్ళే సరికి అందరూ అక్కడే వున్నారు.

ప్రీతికి ఆక్సిజన్ పెట్టారు. సెలైన్ పెట్టారు. వాళ్ళమ్మ కుర్చీలో కూర్చుని చేయి పట్టుకొని వుంది.

ప్రీతి చిన్ని గుండెలు ఆయాసంతో ఎగిరెగిరి పడుతున్నాయి.

నోరు కొద్దిగా తెరుచుకొని వుంది.

ఎప్పుడూ నీరసంగా వుండే కళ్ళు మూసుకొని వుంది.

పెదాలు తెల్లగా పాలిపోయి, ఎండినట్లున్నాయి. నీతు వాళ్ళమ్మ తడి దూదితో పెదాలు తుడుస్తోంది అప్పుడప్పుడు.

అద్దాల తలుపులకు ఇవతల, నీతు ఓ స్టూలు మీద ఒదిగి, ఆ అద్దాల్లోంచి వైర్లతో, ట్యూబుతో గందరగోళంగా వున్న ప్రీతిని బిత్తరపోయి చూస్తోంది.

లోపల వున్న వాళ్ళమ్మ కళ్ళు ఏడ్చి ఏడ్చి వుబ్బి వున్నాయి.

బయటవున్న వాళ్ళ నాన్న, మామ్మల పరిస్థితి అంతకంటే మెరుగేమీ కాదు.

వారందరికీ ధైర్యం చెప్పి, చెక్ అప్ చేసిన తరువాత ఓ.పి.కి వెళ్ళిపోయాడు సుధీర్.

భావన కొద్దిసేపు కూర్చుని, నీతూని తీసుకొని ఇంటికి వెళ్ళింది.

నీతు కాస్త తేరుకొని భావనతో కబుర్లలో పడింది.

కాసేపటికి వాళ్ళ మామ్మ వచ్చి కేకేయడంతో, మొహం వేలాడేసుకొని తమ ఇంటికి వెళ్ళిపోయింది నీతు.

"నిన్న, మొన్నటి దాకా ఈ చిన్నదాన్ని వేయించుకుతినేది. ఇప్పుడిప్పుడే కాస్త ఇద్దరూ బాగా వుంటున్నారనుకొంటే ఆ అరిష్టం దాపురించింది. తెల్లారే లేచి ప్రీతి దగ్గరికి వెళ్ళింది.



దుప్పట్లు వుతికే ముందు వేడి నీళ్ళలో నిమ్మకాయ పిండి అందులో దుప్పట్లు వెయ్యాలి. అరగంట తర్వాత ఉతికితే, మట్టి, మరకలు జిడ్డు, పోయి తెల్లగా ఉంటాయి. —డి. భరణి, కర్నూలు

అప్పట్నించి ఇలా బిక్క మొహం వేసింది. పిచ్చి మొద్దు'' నీతు వాళ్ళ మామ్మ వెక్కుతున్న నీతూని చూస్తూ పక్కింటావిడతో అంది.

"పిల్లలేముందండీ? మీ అందరి భయం చూసి కంగారు పడిపోయుంటుంది. స్కూలుకి పంపక పోయారా?'' పక్కింటావిడ మామ్మతో అంటోంది.

నీతును పంపి తలుపేసుకోవడానికి వచ్చిన భావనకి ఈ మాటలు చెవిన పడ్డాయి.

• • •

సుధీర్ మధ్యాహ్నం ఇంటికి రాగానే భావన ఆత్రంగా ప్రశ్నించింది.

"ప్రీతికి ఎలా వుంది?'' అంటూ.

"ఇప్పుడు కాస్త ఫరవాలేదు. నాతో కొద్దిసేపు మాట్లాడింది'' అన్నాడు సుధీర్ స్టెత్ భావన చేతికిస్తూ.

"వాళ్ళమ్మ ఏమైనా తేరుకుందా?'' ఆదుర్దాగా ప్రశ్నించింది భావన.

"ఫరవాలేదు'' అన్నాడు సుధీర్.

"ప్రీతి ఐస్‌క్రీం తిన్నదట!'' లుంగీ కట్టుకొంటూ అన్నాడు సుధీర్.

"ప్రీతి తిన్లేదు. తినిపించారు!'' గొంతులో ఎలాంటి భావం తొణికించకుండా అంది భావన.

"ఎందుకలా?'' ఆశ్చర్యంగా అడిగాడు సుధీర్.

"చంపడానికి!'' స్పష్టంగా అంది భావన.

"అంత చిన్న పిల్ల మీద కక్షా?'', నమ్మలేనట్లు అన్నాడు సుధీర్.

సాలోచనగా తలాడిస్తూ, "ప్రీతికి ఫుడ్ ఎలర్జీ వుందని తెలిసిన వాళ్ళే ఎవరైనా అయి వుంటారు. అయినా ఎంత రిస్క్ ఫేస్ చేయాల్సి వచ్చింది! ఎందుకు చేసి వుంటారీ పని?'' ఆసక్తిగా అడిగాడు సుధీర్.

"అడ్డు తొలగించుకోవడానికి!'' నింపాదిగా అంది భావన.

"అయితే హంతకుల్తో దోస్తీ చేస్తున్నావన్న మాట! ఊ...? అయితే, నీతో కష్టమే! సరే కానీ, ఇంతకీ ఎవరు ఈ పని చేసింది?'' కుతూహలంగా అడిగాడు సుధీర్.

భావన గొంతులో ఎలాంటి భావం తొణికించకుండా, స్పష్టంగా, నింపాదిగా అంది.

"నీతు!... పర్ణిత!'' ❑